# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 7 జూలై 2024

తెలంగాణ ప్రాంతీయం




# పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్

**ఖమ్మం జులై 6(నినాదం న్యూస్)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ అన్నారు. శనివారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో 75వ వన మహోత్సవం పురస్కరించుకుని అటవీ ముఖ్య అధికారిణి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో ముఖ్యమని తెలిపారు. పచ్చని ఖమ్మం జిల్లా, పచ్చని తెలంగాణ కు మనం ప్రతిన బూనాలన్నారు. వాన మహోత్సవంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేసి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లిజిల్లా అటవీ అధికారి సిద్దార్ధ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు ఈ వన మహోత్సవంలో భాగంగా 31.06 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం లక్ష్యం ఇచ్చిందన్నారు. ఇట్టి లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా సాధించుటకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని అటవీ అధికారి అన్నారు. ఈ సందర్భంగా అటవీ బీట్ అధికారి వి. సాంబయ్య అడవుల్లో పెరిగే చెట్ల విత్తనాలను ప్రదర్శించి, అటవీ ఉత్పత్తులు, వాటి ప్రయోజనాలపై అధ్యాపకులు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ వనజీవి రామయ్య దంపతులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, కళాశాల అధ్యాపకులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ పెంపు హామీలను వెంటనే అమలు చేయాలి

### వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్

**మల్కాజిగిరి, జులై 6(నినాదం న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేయూత పథకం క్రింద వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్ రూ.4 వేలు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్నా పెంచిన పెన్షన్ అమలు చేయడంలో విఫలమైందని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎన్ వినయ్ అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రలో నూతంగా ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోనే పెంచిన పెన్షన్ 1వ తేదిన ప్రభుత్వ ఉద్యోగుల జితల మాదిరిగా పంపిణీ చేశారు.మరి తెలంగాణ రాష్ట్రంలో 7 నెలలు గడుస్తున్నా పెంచిన పెన్షన్ అమలు చేయకపోవడం బాధరం. అందులో బాగంగా మంద కృష్ణమాదిగ గత నెల 25న ప్రభుత్వానికి సందేశం ఇచ్చారు. పెంచిన పెన్షన్ ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని జిల్లాలలో ధర్నాలు నిర్వహిస్తామని, అందులో భాగంగా నే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ రూ.6 వేలు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ.4 వేలు ఇవ్వాలని గత 2 సం" ల నుండి పెండింగ్ లో పెన్షాన్స్ వెంటనే మంజూరు చేయాలని.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని, వికలాంగులకు ఎలాంటి లేకుండా 1 లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలని మహిళలకు కల్పించిన మాదిరిగా ఉచిత బస్ సౌకర్యం వికలాంగులకు కూడా కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ ఆఫీసర్ కిందికి వచ్చి మీ సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళి పరిష్కారం అయేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఏర్పాలి మంగమ్మ, గంగపుత్ర.స్టీను, బి.లక్ష్మి, జి.సురేష్ కుమార్, షేక్ షబానా, జి.నర్సింహ పాల్గొన్నారు.







# దొంగలను పట్టేదెవ్వరు..?

- కోడంగల్ నియోజకవర్గంలో వరుస దొంగతనాలు
- రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్న దుండగులు
- డబ్బులు, నగలు పట్టుకెళ్తున్న దొంగలు
- గుట్టు చప్పుడు కాకుండా గ్రామాల్లో వరుస దొంగతనాలు

**కోడంగల్ జులై 16 నినాదం న్యూస్**

ఒకప్పుడు దొంగతనాలు అనేవి ధనవంతుల ఇండ్లల్లో,పంటకోత సమయంలో వ్యవసాయ పొలాల్లో ధాన్యం ఎత్తుకెళ్ళడం వంటివి జరిగేవని పెద్దలు చెప్పేవారు. కాలం మారుతున్న క్రమంలో దొంగలు కూడా అప్డేట్ అవుతూ పట్టణాలు నగరాల్లో ఇండ్లదొంగతనాలు,పట్టపగలే మహిళల మెడలో నుండి నగలు లాక్కెళ్ళడం వంటి దొంగతనాలు ఇప్పటి వరకు జరిగాయి. కానీ ప్రశాంతతకు, ఆత్మీయ బంధాలకు, మానవత్వాలకు మరోపేరుగా నిలిచే పల్లెల్లో అర్ధరాత్రి దొంగతనాలు జరుగుతున్నాయనడంలో ఎవరూ కూడా సందేహపడాల్సిన పనిలేదు. ఇది పల్లె ప్రజలే ప్రత్యక్షంగా చెబుతున్న మాటలు.... నిజంగానే జరుగుతున్న దొంగతనాలు.

కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నెలరోజులుగా రాత్రి పూట వరుస దొంగతనాలు జరుగుతున్నాయి.పొద్దున నుండి రాత్రి తిని పడుకునే వరకు తాళం వేసిన ఇండ్లు తెల్లారేసరికి తాళం విరిగిపోయి ఉండడం,ఇంట్లో ఉన్న బీరువా తాళాలు -మిగతా 2లో

## రేషన్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీ



**మంథని జూలై 6(నినాదం న్యూస్)**

మంథని మండలంలో పలు రేషన్ షాపులను శనివారం ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మైదుపల్లి గ్రామంలో రేషన్ షాప్ నంబర్ 29 తనిఖీ చేయగా 3.60 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉందని అదేవిధంగా గుమ్మనూరు గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 5 తనిఖీ చేయగా పది క్వింటాలు తక్కువగా గుర్తించామన్నారు. సదరు రేషన్ డీలర్ల మీద కేసు నమోదు చేశామన్నారు. బియ్యాన్ని ప్రజలకు సక్రమంగా సరఫరా చేయాలని, అలా కాకుండా అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలో ఇన్ఫోసిమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయం



**చేవెళ్ల జులై 06 ( నినాదం న్యూస్):**

స్వతంత్ర సమరయోధుడు భారతదేశ మాజీ ఉప ప్రధాని రాజకీయ కోవిందుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు చేసిన సేవలు చిరస్మనీయమని బిజెపి మండల మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి అనంతరెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అతేల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ దళిత బహుజనుల సంక్షేమం కోసం ఆ విశ్రాంత కృషిచేసిన మహనీయులు అని, భారత దేశ ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవలు అందించిన స్వాతంత్ర సమరయోధులు శ్రీ బాబు జగ్జీవన్ రావు ర అని కేంద్ర మంత్రిగా అడుగు వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అని ఆయన సేవలు మరువలేవని మన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్డి బిజెపి సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్ అడెట్ల శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి అశోక్ చంద్రశేఖర్ రెడ్డి నితీష్ రెడ్డి అభిలాష్ బాబు మల్గారి మధుకర్ రెడ్డి మచ్చేందర్ రెడ్డి అభిషేక రెడ్డి జైపాల్ గౌడ్ చాకలి శ్రీనివాస్ చాకలి శ్రీనివాస్ గణేష్ జై సింహారెడ్డి సుభాన్ గౌడ్ ప్రశాంత్ రెడ్డి విష్ణు హర్షిత్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## అలయన్స్ క్లబ్ జిల్లా - 258 జోన్ చైర్మన్‌గా అశోక్

**ధర్మారం జులై 6, (నినాదం న్యూస్)**
అలయన్స్ క్లబ్ జిల్లా - 258 జోన్ చైర్మన్‌గా ఎలగందుల అశోక్ నియామకం అయ్యారు. ధర్మారం మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సత్య శ్రీ ట్రేడర్స్ అధినేత ఎలగందుల అశోక్‌ను వివిధ సేవా సంస్థలలో చురుకుగా పాల్గొని మరి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను అతనినీ నేరుగా గుర్తిస్తూ ఏకగ్రీవంగా జిల్లా గవర్నర్ సిరిపురం రాజేష్ అలయన్స్ క్లబ్ -258 జోన్ చైర్మన్‌గా నియామకం ప్రకటించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత సిరిపురం సత్యనారాయణ, జిల్లా రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ధర్మారం అలయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ అతనిని శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందిస్తూ తెలిపారు. తర్వాత అశోక్ మాట్లాడుతూ జిల్లా జోన్ చైర్మన్ గా నియమించినందుకు చాల సంతోషంగా ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో నూతన క్లబ్బులను ఏర్పాటు చేస్తూ, వాటిని అభివృద్ధిపరిచి పలు సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పట్టణ వ్యాపారస్తులు అశోక్ ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఊరూరా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి

**ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ బండారు సురేందర్**



**భీమదేవరపల్లి జూలై 6 (నినాదం న్యూస్)**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి జులై 7నాటికి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని హనుమకొండ జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ ఇంచార్జ్ బండారు సురేందర్ మాదిగ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడి చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్లు మొదలుకొని వృద్ధులకు,వికలాంగులకు పింఛన్లు, దళితులపై వివక్షతో జరిగే హత్యలు అత్యాచారలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఏర్పాటు మొదలగు అనేక విజయాల సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి మధుకర్ అడ్వకేట్, నక్క సుని మండల అధ్యక్షుడు పార్నందుల సురేష్, మాడుగుల ప్రభుదాస్, వర్కిల కిషోర్ పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో జగజ్జీవన్ రామ్ వర్ధంతి

**భీమదేవరపల్లి జూలై 6 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని అంబేద్కర్ కూడలి వద్ద శనివారం రోజు జాతీయ నాయకుడు బాబు జగజీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర అనంతరం మొదటి పార్లమెంట్లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసే దేశంలో వెట్టిచాకిరి నిర్మూలించాడని, తపాలా మంత్రిగా పనిచేసే ఊరు రా తపాలా కార్యాలయాలు ఏర్పాటు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాలా ప్రభాకర్, డ్యాగల సారయ్య, కొలుగూరి రాజు,బండారు సురేందర్ మాట్ల వెంకటస్వామి నక్క సునీల్, తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్ ఆశీర్వాదము ఐలయ్య భీమ్ రెడ్డి సంజీవ్ ప్రభుదాస్ పాల్గొన్నారు.



### రోడ్డు సౌకర్యం లేని

# భూదేవి నగర్ రైల్వే స్టేషన్

**అల్వాల్ జులై 6( నినాదం న్యూస్)**
కోత్తగా ఏర్పడిన భూదేవి నగర్ రైల్వే స్టేషన్ కు వేంకటపురం, చిత్తరయ్య కాలనీ, దినకర్ నగర్, కోత్తబస్తి, ఇందిర నగర్, లోతుకుంట, భూదేవినగర్, రాజీవ్ నగర్, శివనగర్, టేలికా మ్ నగర్, సుభాష్ నగర్ , అనేక కాలనీల, వాసులకు అందుబాటు లో ఉన్న భూదేవి నగర్ రైల్వే స్టేషనుకు వెళ్లడానికి దారులు లేవు. ఉత్తరం సైడ్ నుండి వెంకటాపురం చిత్తారయ్య నగర్ కాలనీలో నుంచి కాలనీ రోడ్డు ఉంది, దక్షిణం సైడు భూదేవి నగర్ ఉంది అటుపక్క అసలు రైల్వే గేట్ లేదు రాజీవ్ నగర్, టెలికం కాలనీ, ఇందిరానగర్, సుభాష్ నగర్ తదితర కాలనీవాసులు రైల్వే స్టేషన్ కు రావాలంటే బ్రిడ్జి కిందికి వెళ్లి వెంకటాపురం నుంచి చిత్తరయ్య కాలనీ నుంచి స్టేషన్లోకి రావాలి దాదాపు ఒక కిలోమీటర్ తిరిగి రావాల్సి ఉంది. ఈ కాలనీవాసులు స్టేషన్ లోకి రావాలంటే రైల్వే అదికారులు దారులు చూ పించాలి. రైల్వే స్టేషన్‌లో ఒకపక్క ప్లాట్ ఫారంలో అన్ని పిచ్చి మొక్కలు పేరిగాయి. భూదేవి నగర్ సైడు రైల్వే ప్రహరీ గోడ అనుకొని దాదాపుగా ఒక కిలోమీటర్ పొడుగు గుడిసెలు ఉన్నాయి వీరికి అల్వాల్ మున్సిపాలిటీ వారు వేసిన పబ్లిక్ టా




యిలేట్స్ ఉన్న రైల్వే కట్ట పైన, స్టేషన్ చుటుప్రక్కల బహిర్ భూమికి వెళ్ళుతారు. ఇవ్వన్నీ దాటు కుంటు గుడిసెల పక్క సందులలో నుండి రైల్వే స్టేషన్‌కు రావాలంటే ఎంతో ఇబ్బంది అవుతుంది. స్టేషన్‌కు దారులు వేయాలని, అక్కడ ఉన్న పిచ్చి చెట్లను కోటి వేయాలని గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ (ఏ - బ్లాక్) డిమాండ్ చేస్తున్నాయి. రైల్వే అధికారులు సమస్యలపై స్పందించకుంటే పెద్దఎత్తున ప్రజలను కదిలించి ఆదోళనాలు, దర్నాలు, చేస్తామని అణగారిన ప్రజా హక్కుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి, సి. యల్. యాదగిరి, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి అద్యక్షులు, గద్దర్ అభిమానుల సంఘం శివ శంకర్ సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా స్వాగత్ ఉత్సవం

**కరీంనగర్, జులై 6(నినాదం న్యూస్ )**
పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ఘనంగా స్వాగత్




ఉత్సవం.కొత్త విద్యార్థులు ఉత్సాహంతో ఉప్పొంగుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, రకరకాల ఆటలతో స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు స్వాగత్ పేరుతో నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు .ఈ ఫ్రెషర్స్ డే పార్టీ కార్యక్రమం పూర్వ విద్యార్థులు తమ తోటి నూతన విద్యార్థు లతో శాశ్వ త సంబం ధాలను ఏర్పరచు కోవడానికి వీలు కల్గుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పారమిత పాఠశాల చైర్మన్ ఈ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత హాస్టల్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు స్వాగత జానపద నృత్యాలతో,పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఒకరినొకరు తెలుసుకోవడం, బృంద స్ఫూర్తిని పెంపొందించడం, నాణ్యమైన విద్యను అందించడంలో మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొ ందించడంలో పారమిత పాఠశాల నిబద్ధతను కలిగి వుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, వి యు ఏం ప్రసాద్, అనుకర్ రావు, వినోద్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలను పట్టేదెవరు..?

(మొదటిపేజీ తరువాయి..)
విరగొట్టడం, ఇంట్లోని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండడం కనిపిస్తుంది. దీంతో గ్రామాల్లో చాలా మంది ప్రజల్లో అనేక అనుమానాలు, చోటుచేసుకుం టున్నాయి. పలువురు భయాందోళనలకు గురవుతు న్నారు. ఆయం చూసిన వాళ్ళే దొంగతనాలకు పాల్పడుతున్నట్లు కొందరు అభిప్రాయపడితే, దొంగల మూట తయారైందని,ఏ పని-పాట చేయడం చేతగాని వ్యర్థులు కొందరు సమూహంగా ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా పగలంతా ఆయం చూసుకొని రాత్రి అందరూ నిద్రలోకి జారుకున్న తరువాత నేరుగా దొంగతనాలకు పాల్పడుతున్నారనీ, ఇలాగే జరుగుతూ పోతే ఏఇళ్ళు కూడా వదలరనీ, ఇంకా మీరితే పట్టపగలే దొంగతనాలు జరుగుతాయని ఆనోట ఈనోట పలు రకాల మాటలు వినపడుతున్నాయి.పొద్దంతా కాయకష్టం చేసుకుని సాయంత్రానికి ఇంటికి చేరుకుని పిల్లాపాపలతో సంతోషాలు పంచుకుని బుక్కెడు బువ్వ తిని నిద్రలోకి జారుకుని మళ్ళీ తెల్లారక ముందే నిద్రలేచి పనిలోకి జారుకునే గ్రామీణ ప్రజల్లో అభద్రతా భావం చోటుచేసుకుంది. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టడు అన్నట్లు గా దొంగల వ్యవహారం కొనసాగుతోంది.

**పలుగ్రామాల్లో జరిగిన దొంగతనాలు**
దాదాపు నెలరోజుల కిందట కోడంగల్ మండలంలోని అంగడి రాయిచూరు గ్రామంలో రెండు పాడిగేదెలు పట్టుకెళ్ళడం జరిగింది. అదే గ్రామంలో ఒక రైతుకు సంబంధించిన రెండు కాడెద్దులను అర్ధరాత్రి దొంగలు పట్టుకెళ్ళగా, పక్క మండలంలోని జాతీయ రహదారిపై ఉన్న గ్రామస్థులు పట్టుకొనగా ఎద్దులను వదిలిపెట్టి దుండగులు పారిపోయారు. బొంరాస్ పేట్ మండలం లోని తుంకిమెట్ల గ్రామంలో రెండు కాడెద్దులను పట్టుకుని పక్కరాష్ట్రం లోని సరిహద్దు ప్రాంతం మెతుకులో పట్టుబడ్డారు. దాంతో ఆగకుండా తుంకిమెట్ల పరిసర గ్రామాల్లో నాందార్ పూర్ గ్రామంలో మూడు ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడగ ఒకరి ఇంట్లో రెండు తులాల బంగారం, సమీప తాండలో ద్విచక్రవాహనం తోపాటు కొంత నగదును పట్టుకెళ్ళారు...ఏర్పుమళ్ళ గ్రామంలో ఆరు ఇండ్లల్లో భారీగా నగదు, డబ్బులు లాక్కెల్లారు. మహంతి పూర్, బొంరాస్ పేట్ గ్రామాల్లో కూడా పలువురి ఇండ్లల్లో దొంగతనాలు జరిగాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

### గ్రామాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలి

నమ్మకానికి మారుపేరుగా నిలిచే గ్రామాల్లో వరుస దొంగతనాలు జరగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రజల్లో ఇప్పటికే అభద్రతా భావం ఏర్పడింది. ఇలాగే జరిగితే ప్రాణాలకే ముప్పు వాటిల్లే సమయం వస్తుంది. కాబట్టి గ్రామాల్లో యువత, నాయకులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

**- మంబపురం మల్లేశ్ నాందార్ పూర్**

### పోలీసులు రాత్రి పెట్రోలింగ్ చేయాలి

గ్రామాల్లో జరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టడంలో పోలీసులు మరింత నిఘా పెంచాల్సిన అవసరం ఉంది. రాత్రి పూట పోలీసులు పెట్రోలింగ్ చేయాలి.ఇటీవల పోలీసులు కూడా రాత్రి పెట్రోలింగ్ చయడం లేదని దాంతో దొంగలు మరింత దొంగతనాలకు పాల్పడుతున్నారు.

**- లక్ష్మణ్ బోడబండ తాండ**

# ఎమ్మెల్యేకు కంటోన్మెంట్ బోర్డ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అభినందనలు

**అల్వాల్, జూలై 6( నినాదం న్యూస్)**

కంటోన్మెంట్ బోర్డు సివిల్ ఏరియాస్ విలీన ప్రక్రియను ప్రారంభించినందుకు వీలైనంత తొందరగా విలిన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడు ఎం నరసింహ అధ్యక్షతన కంటోన్మెంట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూనియన్ వర్కర్స్ సభ్యులందరు కలిసి కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష కృతజ్ఞతలు తెలిపి యూనియన్ సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ యూనియన్ వర్కర్స్ గా కంటోన్మెంట్ బోర్డ్ ఆధీనంలో పని చేస్తున్నారు వారికి సరైన గుర్తింపు లేదు ఈ బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్ కి ఎటువంటి సౌకర్యాలు లేకుండా అన్యాయానికి గురవుతున్నారని జిహెచ్ఎంసిలో విలీనం కావడం ద్వారా జిహెచ్ఎంసి వర్కర్స్ మాదిరిగానే అన్ని వసతులు కార్మికులకి వర్తిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్మికులకు అందరికీ ప్రభుత్వం నుండి పథకాలు వర్తించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కర్స్ అధ్యక్షుడు నరసింహ, రవీందర్ వర్కర్ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో జూనోసిస్ డే

**పాలేరు జూలై 6(నినాదం న్యూస్)**

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారంన ఆదు నేలకొండపల్లి మండల కేంద్రంలో ని పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలు పశువులుజంతువుల నుండి ప్రజలకు సంక్రమించే వ్యాధులు నివారణ ముందు జాగ్రత్త చర్యలపై పశు వైద్యాధికారి బి శ్రీనివాసరావు డాక్టర్ టి సంజయ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంపుడు కుక్కలు పశువుల నుండి యజమానులకు సంక్రమించే వ్యాధులు నివారణ చర్యలు తోపాటు మాంసము పాలు లాంటివి పరిశుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా పశువుల జంతువుల నుండి ప్రజలకు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉండదని పశు యాజమానులు మరియు మాంసం పాలు వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహారపు అలవాట్లు కూడా ఒక నిర్దిష్ట ప్రకారం పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. జులై 6న ప్రపంచవ్యాప్తంగా జూనోసిస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా 25 పెంపుడు కుక్కలకు రేబిస్ నిరోధక ఇంజక్షన్లు ఉచితంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెన్నపూసల సీతారాములు మల్లెబోయిన సత్యనారాయణ యడవల్లి ఉపేందర్ బొల్లం సత్యనారాయణ మరియుపశువైద్యశాల సిబ్బంది గోపాల మిత్రలు జి నరసింహారావువి నరేష్ అటెండర్ రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాల్వ నర్సయ్య యాదవ్ వర్ధంతి

**కరీంనగర్, జులై 6(నినాదం న్యూస్ )**

కరీంనగర్ జిల్లాలోని బొమ్మకల్‌లో కాల్వ నర్సయ్య యాదవ్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అఖిల భారత యాదవ్ మహాసభ జాతీయ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు కాల్వ నర్సయ్య యాదవ్ 5వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బండి మల్లన్న యాదవ్ హాజరు అయ్యి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్. యువ నాయకులు కొండ రవి యాదవ్ , గాయకులు సామాజిక సేవకులు జాతీయ యువజన అవార్డు గ్రహీత కదారి ఐలయ్య, చిగుర్ల శ్రీనివాస్ జంగా తిరుపతి యాదవ్, కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్, కాల్వ శ్రీనివాస్ యాదవ్, నలువాల సదానందం యాదవ్, దాడి మినయ్య యాదవ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హోటళ్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు

## - పలు హోటళ్లకు జరిమానాలు విధించిన అధికారులు

**నిజామాబాద్ ప్రతినిధి, జూలై 6 (నినాదం న్యూస్) :**

నగరంలోని పలు హోటళ్ళలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, రెవిన్యూ ఆఫీసర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ నరేంద్ర ఆధ్వర్యంలో నగరంలో ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్సులు, పరిసరాల పరిశు భ్రత పై తనిఖీలు చేపట్టారు. శనివారం నగరంలోని నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హోటల్ లో తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శనివారం పశువధశాల కు సెలవు కావడంతో శుక్రవారం నిలువ ఉంచిన మాంసం పదార్థాలను కస్టమర్లకు అందిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ హోటల్ కు రూ.15 వేల జరిమానా విధించారు. అదేవిధంగా బిర్యానీ దర్బార్ హోటల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలను గుర్తించి ఆ హోటల్ కు రూ.10 వేల జరిమానా విధించారు. అదేవిధంగా హాట్ చిప్స్ అమ్మే దుకాణంలో ప్లాస్టిక్ కవర్లను గుర్తించి రూ. 3 వేల జరిమాన విధించారు.



# గిరిజన పాఠశాలలో పనులు పూర్తి చేయాలి

## - ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 6(నినాదం న్యూస్ )**



ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని గిరిజన సంక్షేమ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవితో కలిసి వసతి గృహాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల సముదాయం ప్రధానోపాధ్యాయులు, ఎస్. సి. ఆర్. పి. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న కొలాం విద్యార్థినీ, విద్యార్థుల ఆధార్ కార్డులు అప్డేట్ చేస్తూ ఫోన్ నంబర్లు అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలని, ఆధార్ లేని కొలాం విద్యార్థులకు ఆధార్ కార్డులు మంజూరు చేయడం కొరకు శిబిరాలు ఏర్పాటు చేయాలని, వందన్ వికాస్ కేంద్రాల ద్వారా ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుదీకరణ, మూత్రశాలలు, అదనపు తరగతి గదుల పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై మెరుపు దాడులు

**మల్లాపూర్, జూలై 06 (నినాదం న్యూస్):**

మల్లాపూర్ మండలం లోని వేంపల్లి, వెంకట్రావ్ పెట్ గ్రామంలో గుడుంబా స్థావరాలపై శనివారం మెరుపు దాడులు చేశారు. దాడులలో 250 లీటర్ల బెల్లం పాకం, 6 లీటర్ల నాటు సారా లభించినట్లు ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ తెలిపారు. ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి అతనిని బెండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. ఈ సంధ్బంగా సీఐ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో గుడుంబా తయారీదారులను, అమ్మకం దారులను, సరఫరాదారులను ఉపేక్షించేది లేదని ఎవరైనా నేరం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సారా తయారీదారులకు, సారా తయారీకి ఉపయోగించే బెల్లం, పట్టిక అమ్మే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ చట్టం కింద అరెస్టు చేస్తామని అన్నారు. దాడులలో ఎస్ హెచ్ ఓ మెట్ పల్లి, ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్, మల్లాపూర్ మండలం పోలీస్ ఎస్సై కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనంపై ఎస్సై విచారణ

**మంథని జూలై 6 (నినాదం న్యూస్)**

ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామ పంచాయతీ లోని సామాగ్రి దొంగతనం గ్రామ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయన ఫిర్యాదు మేరకు శనివారం ఎస్సై మధు సూదన్ రావు గ్రామం లో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ లోని కంచెకు వేసే జాలిని పారిశుద్య కార్మికుడు ఓదెలు ఎత్తుకు పోగ అతని వద్ద నుండి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఓదెలు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గతంలో ఖమ్మం పల్లి గ్రామంలో పంచాయతీకి సంబందించిన విద్యుత్ మోటార్లు సైతం చోరికి గురికాగా కేసులు నమోదు చేశారు.

# నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**కోదాడ,జూలై 6 (నినాదం న్యూస్):**

కోదాడ లోని మజీద్ కాంప్లెక్స్ కు చెందిన మహమ్మద్ మోసిన్ అలీ వ్యక్తి తన కిరాణ జనరల్ స్టోర్ నందు అమ్ముదానికి నిలవ ఉంచిన 63,000 రూ .విలువ చేసే ప్రభుత్వం నిషేదించిన గుట్కా, పాన్ మసాల, పోగాకు ఉత్పత్తులను పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. నల్గొండకు చెందిన మనోజ్ కుమార్ సూర్యాపేట కు చెందిన షేక్ నదీమ్ ల వద్ద కొనుగోలు చేసి తన షాపు నందు పెట్టుకొని అమ్ముచుండగా నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళి పట్టుకున్నట్లుగా తెలిపారు. షాప్ యజమానిపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ప్రభుత్వ నిషేదించిన గుట్కా, పాన్ మసాల, పోగాకు ఉత్పత్తులను అమ్మినా కలిగి ఉన్నా చట్ట రీత్యా చర్య తీసుకుంటామని పట్టణ సీఐ రాము తెలిపారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

**అల్వాల్, జూలై 6 (నినాదం న్యూస్)**

సంఘ సేవకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ కౌన్సిలర్ నిమ్మ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జేపీసీ ప్రాంగణంలో జరుపుకున్నారు. పలువురు కార్యకర్తల మధ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ గౌడ్ ,వినయ్ కుమార్ ,మాచర్ల శ్రీనివాస్, అజయ్ రెడ్డి ,రాజిరెడ్డి ,అనిల్ రాజు, ఉదయ్ , మహేష్ సంజయ్ కిరణ్ యుగంధర్ రాఘవేంద్ర చారి కరుణశ్రీ ,అనురాధ పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 6 (నినాదం న్యూస్) :**

భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా, తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జి శ్రీసుధ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూ, తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. కానీ నేడు అనేకమంది విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగించే అంశంగా మారిందన్నారు. అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికత, సమాచార విప్లవంతో విజ్ఞాన పరమైన అనేక అంశాలను తెలుసుకునే వెసులుబాటు ఏర్పడిందని, అదే సమయంలో యువత, విద్యార్థులు పెడద్రోవ పట్టేందుకు కూడా ఇవి కారణభూతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గమ్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లక్ష్యం వైపు పయనించే క్రమంలో ఎదురయ్యే అపజయాలు, ప్రతీకూల పరిస్థితులను చూసి ఎంతమాత్రం వెనుకంజ వేయకూడదని, జీవితంలో గెలుపోటములు ఒకే నాణానికి రెండు పార్శ్వాలు వంటివని ఉద్బోధించారు. విద్యార్థి దశ నుండే క్రీడలు, వ్యాయామాలు వంటివి ఆచరిస్తే, గెలుపోటములను సమానంగా స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని అన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ, మన లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్తే తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని హితబోధ చేశారు. హైకోర్టు జడ్జి పి.శ్రీసుధ మాట్లాడుతూ బాధ్యతల భారం తెలియని నేటి తరం పిల్లలు, చిన్నచిన్న కారణాలకే మానసిక సమతుల్యాన్ని కోల్పోతున్నారని, అలాంటి వారు ఎంతో సులభంగా డ్రగ్స్ వైపు మొగ్గుచూపుతూ వాటికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమను తాము పరిరక్షించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడినట్లు గమనిస్తే, వెంటనే వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని, దీనిని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండడం వల్ల ఎదుర్కోవాల్సి వచ్చే శిక్షలు తదితర అంశాల గురించి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్బల్యతను కలిగించడమే కాకుండా, సమాజానికి కూడా ఎంతో హానికారకంగా మారాయని అన్నారు. కాగా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాల గురించి జిల్లా జడ్జి సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదివాసీలతో ఆత్మీయ సమ్మేళనం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 06(నినాదం న్యూస్ )**

మారుమూల ఆదివాసి గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివాసి నాయకులతో ఆత్మీయ సమ్మేళనంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడావి గుణవంతు రావ్, నర్సింగరావు రాజ గోండ్ సేవా సమితి జిల్లా నాయకులు, కుడి మేత యశ్వంతరావు రాయి సెంటర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రం ఆనంద్ రావు సర్ మేడి సిర్పూర్ యు, ఆత్రం లక్ష్మణ్,సోయం బాపూరావు ,కురుషాంగ మోతిరాం జిల్లా సార్ మేడి, పెందూరు సుధాకర్ రాజ్గోండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆత్రం భీమ్రావు కోలం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొదలైన వివిధ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావుపాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, ఆదివాసి నాయకులను శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్పీ, ఆదివాసీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలకు మారుమూల గ్రామంలో ప్రజలకు అన్ని రంగాలపై పట్టు ఉండాలని ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొంటూ, ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే చదువుకు ప్రాధాన్యం ఇచ్చి ఉన్నత చదువులను అభ్యసిస్తూ ఉన్నత ఉద్యోగాలను సంపాదించాలని సూచించారు. ప్రభుత్వం అందజేసే ప్రతి ఒక్క ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఆదివాసుల గిరిజన ఆచార సంప్రదాయాలు సమాజంలో ప్రత్యేక ముద్ర వేస్తాయని తెలియజేశారు. అదేవిధంగా గంజాయి కల్తీకల్లు గుడుంబా లాంటి చెడు అలవాట్లను మానుకొని సమాజంలో ఉన్నతంగా జీవించాలని సూచించారు. ఆదివాసీలు సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఉన్నత స్థితి చేరుకోవాలని తెలియజేశారు. ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ తరపున చేయడానికి ముందుంటామని తెలియజేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తిర్యాని మండలంలోని గుండాలలో ఏడు కిలోమీటర్ల రోడ్డును మరియు రెబ్బెన మండలంలోని మాడవాయిగూడ నుంచి జెండా కూడా వరకు ఐదు కిలోమీటర్ల రోడ్డును నిర్మించినట్లు గుర్తు చేశారు. ఆదివాసి గిరిజన నాయకుడైనటువంటి కొమురం భీమ్ విగ్రహాన్ని మ్యూజియాన్ని జోడేఘాట్ లో సందర్శించినట్టు తెలియజేశారు. అదేవిధంగా యువత సంఘవిద్రోహశక్తుల వైపు మరలకుండా గ్రామ పెద్దలు అవగాహనను కల్పిస్తూ ఉండాలని సూచించారు. అదేవిధంగా పంటలకు రక్షణగా అక్రమంగా కరెంటు తీగలు అమర్చి ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని తెలిపారు, అక్రమంగా కరెంటు తీగలు అమర్చిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. . అడవులలో కలప అక్రమ రవాణా, జంతువుల వేట లాంటివి నేరమని సూచించారు. ఆదివాసి నాయకులతో కలిసి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ సదయ్య, ఎస్బిసిఐ రాణా ప్రతాప్, సిఐ లు సతీష్, శ్రీనివాస్, అంజన్న, చిట్టిబాబు, ఎస్సైలు మరియు వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు సుమారు 200 మంది పాల్గొన్నారు.



# ఘనంగా జగజీవన్ రామ్ వర్ధంతి

**కాగజ్ నగర్ జులై 6 (నినాదం న్యూస్ :**

కాగజ్నగర్ పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో శనివారం బాబు జగజీవన్ రాం వర్ధంతి పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ మాట్లాడుతూ వారు దేశానికి ఎనలేని సేవలందించారని శ్లాగించారు, నాయకులు కలికోట రమణయ్య, మార్త ఉపెందర్, గౌడు,నాగేశ్వర్రావు, పురుషోత్తం,సీతారాం,కోటేశ్వర రావు పాల్గొన్నారు.



# నిజాంసాగర్ అలీ సాగర్ దిగువన ప్రాంత రైతంగానికి సాగునీరు అందించండి

**- జిల్లా కలెక్టర్ కు మెమోరండం అందించిన బిజెపి అధ్యక్షులు దినేష్ కులచారి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 6 (నినాదం న్యూస్) :** నిజాంసాగర్ దిగువన ఉన్న అలీ సాగర్ కెనాల్ కు అధికారులు వెంటనే రైతన్నలకు సాగునీరు అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కోరారు. శనివారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో కలెక్టర్ ను కలిసిన ఆయన రైతాంగ సమస్యలపై వర్షా బావ పరిస్థితుల్లో నేపథ్యంలో కెనాల్ గుండా రైతులకు వెంటనే సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై చాలా రోజులు అవుతున్న వర్షాలు కురవక రైతులు వేసినటువంటి వరి నార్లు ఎండిపోతున్నాయని, వరి నాట్లు వేద్దామనుకుంటున్న సాగునీరు లేకపోవడం వల్ల వర్షాలు కురవకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కావున నిజాంసాగర్ కెనాల్ ద్వారా అల్లి సాగర్ దిగువన ప్రాంతానికి వరినాట్లు వేసుకోవడానికి సాగునీరు అందించాలని కొరారు. ఇప్పటికే నిజాంసాగర్ పరివాహక ఎగువ ప్రాంతాలైన బోధన్, బాన్సువాడకు సాగునీరు అందించి అక్కడి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. కావున నిజాంసాగర్ కెనాల్ ద్వారా అల్లి సాగర్ దిగువన ప్రాంతానికి వరినాట్లు వేసుకోవడానికి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలనికలెక్టర్ ను కోరారు. ఇందల్వాయి మండల అధ్యక్షులు నాయుడి రాజన్న, రూరల్ మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, రూరల్ మున్సిపల్ కార్పొరేషన్ మండల అధ్యక్షులు ఆనంద్, ముష్క సంతోష్, యాదల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మంథని జూలై 6( నినాదం న్యూస్)**

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో శనివారం పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు మంథని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. వారి నుండి 2 బైకులు,6 మొబైల్ ఫోన్స్, రూ.68,050లు నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఊరుబయట మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు.

# దోమల నివారణకు ఫాగింగ్



**మిర్యాలగూడ, జూలై 6(నినాదం న్యూస్)**

మిర్యాలగూడ పట్టణంలో దోమల నివారణకు శనివారం సాయంత్రం 4 ఫాగ్గింగ్ మిషన్లతో ఫోగింగ్ నిర్వహించినట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు రాగా ఫోగ్గింగ్ చేపట్టినట్టు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున పారిశుధ్యం ప ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పట్టణంలోని మురికి వాడల్లో, ప్రధాన మురుగు కాల్వలున్న ప్రాంతాలలో ఫాగ్గింగ్ నిర్వహించినట్టు తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ఉన్నారు.

# సోమ, మంగళ బుధవారాల్లో పారిశుధ్య స్పెషల్ డ్రైవ్

**మిర్యాలగూడ, జూలై 6:-(నినాదం న్యూస్)**

మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 48 వార్డుల్లో సోమ, మంగళ బుధవారాల్లో పారిశుధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు కమిషనర్ ఎండీ.యూసుఫ్ శనివారం తెలిపారు. ఆయా వార్డుల్లోని ప్రధాన, సాధారణ మురుగు కాల్వల్లో మురుగు తీయడం, వీధులు, రోడ్లు శుభ్రపరచడం కార్యాలయాల్లో కూడ పారిశుధ్య పనులు చేపడతామని తెలిపారు. పకడ్బందీగా పనులు నిర్వహించాలని సిబ్బందిని కోరామన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

## రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

నిజామాబాద్ ప్రతినిధి, జులై 6 (నినాదం న్యూస్) : వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖతో పాటు పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి వైద్యారోగ్య శాఖ కమిషనర్ కర్ణన్ సమీక్ష జరిపారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. గడిచిన మూడేళ్ళుగా జిల్లాలో ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదని, అయితే పట్టణ ప్రాంతాలలో ఒకింత వేగంగా విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా




నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతిశుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నివాస ప్రాంతాన్ని ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ సీజనల్ వ్యాధులను నివారించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో జింక్ మాత్రలు, ఓ.ఆర్.ఎస్. అందుబాటులో ఉంచాలని అన్నారు. డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన వివరాలను ప్రైవేట్ ఆసుపత్రులు సైతం అందించేలా చూడాలన్నారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించా లని ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో మున్సి పల్ అధికారులు, గ్రామాలలో ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు వైద్యారోగ్య శాఖ అధికారులతో కలిసి సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు అమర్ సింగ్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ కుమార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణ, అభివృద్ధి కొరకు మిషన్ శక్తి!

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి యువరాజు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 6(నినాదం న్యూస్ )**
మహిళలు, యువతులు, బాలికల రక్షణ, అభివృద్ధి కొరకు జిల్లా శిశు, మహిళ సంక్షేమ శాఖ-మహిళ సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల ప్రత్యేక సంయుక్త అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి యువరాజు అన్నారు. శనివారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారదలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి మాట్లాడుతూ మిషన్స్ శక్తి



కార్యక్రమంలో భాగంగా కెరీర్ గైడెన్స్, సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల నిర్మూలన, సోషల్ మీడియా నుండి వచ్చే సమస్యలు, బాల్య వివాహాల నియంత్రణ ఇతర మహిళ సంక్షేమ అంశాలను వివరించడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నంబర్లు 1098, 181, 100, 1930, 14446 లలో సంప్రదించవచ్చని, బాల బాలికల రక్షణ, శ్రేయస్సు దిశగా ప్రజలందరూ కలిసి కృషి చేయాలని తెలిపారు. బాల బాలికలందరికి సమాన హక్కులు ఉంటాయని, ప్రతి ఒక్కరూ చట్టాలు తెలుసుకోవాలని, మహిళలు, బాలికల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు. తప్పు చేసిన వారికి చట్టం శిక్ష విధిస్తుందని, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, మన ఆలోచన విధానంతో సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని తెలిపారు. మొబైల్ వాడకాన్ని తగ్గించి చదువు, కెరీర్ మీద దృష్టి సారించాలని, ఉన్నత స్థానాలలో నిలిచి ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్, జయరాజ్, ఎ. ఎ. మమత, రాణి, సాగర్, సి. ఎ. మమత, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డుల జారీ

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 6(నినాదం న్యూస్):** జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్‌తో కలిసి ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 24 మంది ట్రాన్స్ జెండర్‌లకు దరఖాస్తులను పరిశీలించి ధృవపత్రాలు, గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందని,



ప్రభుత్వం ప్రజలందరికి సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి పి. రవికుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ డిక్లరేషన్

# ఉత్తమాటలేనా

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 6 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన కాంగ్రెస్ డిక్లరేషన్లు చెప్పిన మాట ఉత్తదేనని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. శనివారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 25,000 గౌరవ పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు దాని ఊసే లేదని, ప్రతి ఏడాది జూన్ 2నాటికీ అన్ని శాఖల్లో జాబ్ క్యాలండర్ ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు చేపడతమని హామీ ఇచ్చి ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ విడుదల చేయలేదని సెప్టెంబర్ లోపు నియామకాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి మెగా డీఎస్సీ అని చెప్పి 7 నెలలు గడుస్తున్న నియామకాలు పూర్తి స్థాయిలో జరగడగం లేదని, మెగా డీఎస్సీ విడుదల చేయాలని బి జె వై ఎం కార్యకర్తలు నిరసనలు చేస్తే పోలీసులతో నిర్భందించి, ముందస్తు అరెస్టులు చేసి, పలు చోట్ల లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కుల గణన, బి సీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలో వచ్చిన 6 నెలలోపే బీసీ రిజర్వేషన్లు పెంపోందిస్తామని అలాగే కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బి సీ రిజర్వేషన్ 23% నుండి 42% కి పెంచుతామన్న హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 2వ దశ గొర్రెల పంపిణీ ఏమైంది అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు అని రైతు సంక్షేమం కొరకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అని చెప్పి రైతులను మోసం చేసిందని రైతన్నల సాగుకు ఇస్తానన్న 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్హులైన మీడియా మిత్రులకు ఇళ్ళ కేటాయింపు హామీ హామీగానే ఉందని గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ ఇల్లు నిర్మించి ఇస్తానని 10 ఏళ్ళు మోసం చేసి, కాంగ్రెస్ రేవంత్ సర్కార్ కూడా అదే తోవలో పోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్స్ ఎరం సుధీర్, మాస్టర్ శంకర్, అసంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, బీజేపీ ఆఫీస్ సెక్రటరీ బద్దం కిషన్, మండల అధ్యక్షులు గడ్డం రాజు,పుట్ట వీరేందర్, బీజేపీ నాయకులు, ప్రభాకర్,ఆనంద్, పవన్, కార్తీక్, ఖైజార్, అంబదాస్,హరీష్, భూమేష్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పుట్టగొడుగుల్లా..



**మంచిర్యాల టౌన్ జూలై 06 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణ పురపా లక పరిధిలో గల 7వార్డులో సమ స్యలు పుట్టగొడుగుల్లా నెలకొన్నాయి. డ్రైనేజీలు చెత్తాచెదారులతో నిండిపోవడం వలన వార్డులో ప్రజలు దుర్వాసన భరించలేక అవస్థ పడుతున్నారు.వార్డులో నివసించే ప్రజలకు తాగడానికి మంచినీళ్లు సైతం సక్రమంగా ప్రతిరోజు రావడం లేదంట, అలాగే వార్డులో రోడ్లు సైతం పగుళ్ళతో అధ్వానంగా తయార య్యాయి. మూలమలుపులో రోడ్ల గుంతలుగా ఏర్పడి రోడ్డు ప్రమాదం జరగడానికి ఆస్కారం జరిగే అవకాశముంటుంది. వార్డులో నివసించే ప్రజలకు వీధి శునకాల బెడద తీవ్రస్థాయిలో ఉంది. వివిధ వ్యాధులతో సతమతమవు తున్న శునకాలు వార్డులో నివసించే ప్రజలను కరుస్తు న్నాయి. దానివలన ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. అక్కడ క్కడ మంచినీటి పైప్ లైన్ లీకేజీలు అయినా కానీ పురపాలక సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అడపాదడపా చర్యలు మాత్రమే తీసుకుంటున్నారు. ఇప్పటికైనా వార్డ్ కౌన్సిలర్ మరియు పురపాలక సంఘం కమిషనర్ స్పందించి వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.